ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్పెషల్

చరిత్రలో నేటి ప్రత్యేకత

- **1831:** బెల్జియం జాతీయదినోత్సవం
- **1960:** ప్రపంచ దేశాలలో మొదటి మహిళా ప్రధానిగా గుర్తించబడిన సిరిమావో బండారు నాయకే శ్రీలంక ప్రధానిగా ప్రమాణస్వీకారం. (చిత్రంలో)
- **1961:** పంజాబీ గాయకుడు, గేయ రచయిత, సంగీత వాద్యకారుడు, సంగీత దర్శకుడు అమర్ సింగ్ చంకీలా జననం. (మ. 1988)
- **1969:** పాత్రికేయుడు, కవి పసునూరు శ్రీధర్ బాబు జననం.
- **1972:** భూటాన్ రాజు జిగ్మె దొరి వాంగ్ ఛుక్ మరణం (జ. 1929).
- **2009:** హిందుస్తాని గాయని, పద్మభూషణ్, పద్మవిభూషణ్ గ్రహీత గంగూబాయ్ హంగళ్ మరణం (జ. 1913).
- **2013:** తెలుగు రచయిత, కళాకారుడు గిడుగు రాజేశ్వరరావు మరణం. (జ. 1932)

బెల్జియం

సిరిమావో బండారు నాయకే

అమర్ సింగ్ చంకీలా

శ్రీధర్ బాబు

జిగ్మె దొరి వాంగ్ ఛుక్

గంగూబాయ్ హంగళ్

గిడుగు రాజేశ్వరరావు

ఆయన వల్లే ఇదంతా సాధ్యమైంది: 'కుబేర'పై రష్మిక పోస్ట్

ధనుష్, నాగార్జున ప్రధాన పాత్రల్లో నటించిన చిత్రం 'కుబేర. ఈ సినిమాలో యాక్ట్ చేయడంపై రష్మిక తాజాగా ఆసక్తికర పోస్ట్ పెట్టారు.



ధనుష్ , నాగార్జున ప్రధాన పాత్రల్లో నటించిన చిత్రం 'కుబేర. ప్రపంచంలోనే అత్యంత ధనవంతుడైన వ్యక్తికి.. వీధుల్లో జీవించే ఓ అతి పేదవాడికి మధ్య జరిగే సంఘర్షణే ప్రధాన ఇతివృత్తంగా రూపొందిన ఈ చిత్రంలో రష్మిక కథానాయికగా నటించారు. సమీరా పాత్రలో ఒదిగిపోయి నటించారామె. సినిమాలో తన పాత్రకు వస్తోన్న ఆదరణను దృష్టిలో ఉంచుకొని రష్మిక తాజాగా ఆసక్తికర పోస్ట్ పెట్టారు. శేఖర్ కమ్ముల వల్లే తాను ఆవిధంగా యాక్ట్ చేయగలిగానని అన్నారు. "శేఖర్ కమ్ముల దర్శకత్వం వహించిన 'కుబేర'లో సమీరా పాత్రలో నటించా. ఆయన వల్లే సమీరా పాత్రలో ఆవిధంగా ఒదిగిపోగలిగాను. వృత్తిపై ఆయనకున్న ప్రేమ తన సినిమాల్లో ఎప్పుడూ కనిపిస్తుంటుంది. అందుకే ఆయనతో కలిసి వర్క్ చేయాలని ఎప్పటినుంచో అనుకుంటున్నా. 'కుబేర'తో నాకు అవకాశం దొరికినప్పుడు.. ఒక నటిగా ఆయన నాకు పూర్తి స్వేచ్ఛనిచ్చారు. అందుకే ఆయన చెప్పినవిధంగా ప్రతి సన్నివేశంలో యాక్ట్ చేయగలిగాను. ఆయన వల్లే ఈరోజు నాకు ఇంతటి ప్రశంసలు దక్కుతున్నాయి. అద్భుతమైన నటీనటులతో పనిచేసినప్పుడు వారికి సమానంగా యాక్ట్ చేయాల్సిన బాధ్యత ఉంటుంది. ధనుష్ లాంటి గొప్ప నటుడు పక్కన యాక్ట్ చేస్తున్నప్పుడు.. ప్రతి సీన్లో శ్రమించాల్సిందే. దేవాతో కలిసి సమీరా పాత్రలో నటించినందుకు ఎంతో సంతోషిస్తున్నా. నాగార్జున సర్ గురించి చెప్పడానికి మాటలు సరిపోవు. ఆయన నుంచి నేనెంతో స్ఫూర్తి పొందాను. ఒక్క మాటలో చెప్పాలంటే ఆయన ది బెస్ట్. ఆయన జీవితం ఎంతోమందికి స్ఫూర్తిదాయకం. ఈ సినిమాలో భాగమైన టీమ్ అందరికీ, నా అభిమానులకు, సినీ ప్రియులకు ధన్యవాదాలు. సమీరా.. ఒక అందమైన గందరగోళం లాంటిది. సినిమా చూసిన తర్వాత నేను ఎందుకు ఇలా చెబుతున్నానో మీరే అర్థం చేసుకుంటారు" అని ఆమె రాసుకొచ్చారు. ప్రతిఒక్కరూ వీక్షించాల్సిన చిత్రమిదన్నారు.

నాగచైతన్య రివ్యూ:

'కుబేర' చిత్రాన్ని నటుడు నాగచైతన్య శుక్రవారం రాత్రి వీక్షించారు. సినిమా అద్భుతంగా ఉందన్నారు. టీమ్ అందరికీ సెల్యూట్ చేశారు. ప్రతిఒక్కరూ ఈ సినిమాను వీక్షించాలని కోరారు.

రిపబ్లిక్ సినిమా CINEMA

'హరిహర వీరమల్లు' కొత్త రిలీజ్ డేట్ ఫిక్స్.. ఎప్పుడంటే?

పవన్ కల్యాణ్ హీరోగా తెరకెక్కిన హిస్టారికల్ మూవీ 'హరిహర వీరమల్లు'. విడుదల తేదీ ఖరారైంది.

'హరిహర వీరమల్లు' పార్ట్ 1 కొత్త విడుదల తేదీ ఖరారైంది. ఈ సినిమాని జులై 24న రిలీజ్ చేయనున్నట్టు చిత్ర బృందం శనివారం ఉదయం ప్రకటించింది. ఈ సినిమా విడుదల పలుమార్లు వాయిదా పడిన సంగతి తెలిసిందే. ఎట్టకేలకు ఈ నెల 12న బాక్సాఫీసు ముందుకు రావాల్సి ఉండగా మరోసారి పోస్ట్పన్ అయింది. పవన్ కల్యాణ్ రాజకీయాల్లో బిజీగా ఉండటం తదితర కారణాలతో ఈ మూవీ షూటింగ్ వాయిదా ఆలస్యమవుతూ వచ్చింది. క్రిష్ కొంతభాగం తెరకెక్కించిన తర్వాత నిర్మాత ఎ. ఎం. రత్నం తనయుడు జ్యోతికృష్ణ దర్శకత్వ బాధ్యతలు తీసుకున్నారు. పవన్ ఇందులో చారిత్రక యోధుడిగా మునుపెన్నడూ చూడని శక్తిమంతమైన పాత్రలో కనిపించనున్నారు. బిజీ షెడ్యూల్ కారణంగా పవన్ రాత్రి 10 గంటలకు డబ్బింగ్ మొదలు పెట్టి ఏకధాటిగా నాలుగు గంటల్లో పూర్తి చేయడం విశేషం. కొన్నాళ్ల పాటు సినిమా సెట్పైనే ఉండటంతో నిర్మాతపై ఆర్థికంగా అదనపు భారం పడిందని భావించిన పవన్.. తాను అడ్వాన్గా తీసుకున్న పారితోషికం మొత్తాన్ని తిరిగి ఇచ్చేశారు. 'అసుర హననం' పాటలోని ఫైట్స్ అన్నీ పవన్ కల్యాణే డిజైన్ చేశారని జ్యోతికృష్ణ ఓ సందర్భంలో తెలిపారు. ఈ సినిమా కోసం పవన్ మార్షల్ ఆర్ట్స్ ప్రాక్టీస్ చేశారు. ఈ పీరియాడికల్ యాక్షన్ మూవీలో నిధి అగర్వాల్ హీరోయిన్. బాబీ దేవోల్, అనుపమ్ ఖేర్, సత్యరాజ్ తదితరులు కీలక పాత్రలు పోషించారు. తొలి భాగం 'హరి హర వీరమల్లు: పార్ట్ 1–స్వార్డ్ వర్సెస్ స్పిరిట్' పేరుతో రానుంది.

రిపబ్లిక్
9948814188,
9985876888
ప్రకటన
ప్రజా సమస్యల పై అనునిత్యం ప్రజా గళాన్ని అక్షర సత్యాలతో కూడిన సంచలన వరుస కథనాలను అందిస్తూ దూసుకెళ్తున్న ప్రజా రిపబ్లిక్ దినపత్రికకు రెండు తెలుగు రాష్ట్రాలలో తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ జిల్లాలలో, నియోజకవర్గాలలో స్టాప్ రిపోర్టర్లు, పాత్రికేయులు, మండలాల నందు పాత్రికేయులు కావలెను. ప్రజల పక్షాన నిలుస్తూ సమస్యల పరిష్కారానికి అక్షర పోరాటం చేయడానికి మాతో కలిసి పని చేసేందుకు ఆసక్తి గల అభ్యర్థులు కర్నూలు మరియు నంద్యాలలోని మా కార్యాలయముల నందు లేదా ఫోన్ నెంబర్లకు సంప్రదించగలరు.
ప్రజా రిపబ్లిక్ దినపత్రిక కార్యాలయం, షాప్ నెం: 26, మొదటి అంతస్తు, శ్రీనివాస కాంప్లెక్స్, శ్రీనిధి టిఫిన్ సెంటర్ ఎదురుగా, నంద్యాల - 518501
డోర్ నెం:46/181/బి-1, మనోజ్ టాలెంట్ స్కూల్ దగ్గర, బుధవార పేట, కర్నూలు - 518001
బొజ్జ నాగేంద్ర
ఎడిటర్ & మేనేజింగ్ డైరెక్టర్

రిపబ్లిక్ స్పోర్ట్స్

రెండో రోజు ఆటకు వర్షం ముప్పు!

లీడ్స్‌లోని హెడింగ్లీ వేదికగా ఇంగ్లాండ్, భారత్ మధ్య అయిదు టెస్ట్ సిరీస్లో భాగంగా మొదటి మ్యాచ్ శుక్రవారం నుంచి ప్రారంభమైంది. మొదటి రోజు ఆట సజావుగా సాగినప్పటికీ.. రెండో రోజు వర్షం వల్ల ఆటంకం కలిగే అవకాశం ఉన్నట్లు వాతావరణ నివేదికలు చెబుతున్నాయి.

లీడ్స్ ని హెడింగ్లీ వేదికగా ఇంగ్లాండ్, భారత్ మధ్య అయిదు టెస్ట్ సిరీస్లో భాగంగా మొదటి మ్యాచ్ శుక్రవారం నుంచి ప్రారంభమైంది. టాస్ గెలిచిన ఇంగ్లండ్ తొలుత బౌలింగ్ ఎంచుకుంది. దీంతో బ్యాటింగ్ ప్రారంభించిన టీమ్ ఇండియా మొదటి రోజు ఆట ముగిసే సమయానికి 359/3 స్కోర్తో పటిష్ట స్థితిలో ఉంది. 175 బంతుల్లో 127 పరుగులతో కెప్టెన్ శుభ్మన్ గిల్, 102 బంతుల్లో 65 పరుగులతో రిషభ్ పంత్ క్రీజులో నాటౌట్గా ఉన్నారు. వాన కురవకపోవడంతో మొదటి రోజు ఆట సజావుగానే సాగింది. ఇంగ్లండ్ బౌలర్లు 85 ఓవర్లు బౌలింగ్ చేశారు. కానీ రెండో రోజు ఆటకు వర్షం అంతరాయం కలిగించే అవకాశం ఉందని వాతావరణ నివేదికలు చెబుతున్నాయి. తొలి రోజైతే టీమ్ ఇండియా ఎలా ఆటలో డామినేట్ చేసిందో.. అలాగే రెండో రోజూ రాణించాలని కోరుకుంటున్న అభిమానులకు ఈ వార్త నిరాశకు గురిచేస్తోంది! లీడ్స్‌లో శనివారం ఉదయం కేవలం 25 శాతం వర్షం పడే ఛాన్స్ ఉంది. కానీ మధ్యాహ్నం దాదాపు 86 శాతం చినుకులు కురిసే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఉరుములు మెరుపులు వచ్చే ఛాన్స్ 31 శాతం ఉంది. ఆకాశం ఈ రోజు మేఘావృతంగానే ఉండనుంది. మొత్తంగా.. రెండో రోజు ఆటలో రెండో, మూడో సెషన్లో వర్షం కురిసే అవకాశం 77 శాతం మేరకు ఉన్నట్లు తెలుస్తోంది. లీడ్స్‌లో ఎల్లో వార్నింగ్ కూడా జారీ చేశారు. ఒకవేళ వర్షం కురిస్తే.. శుభ్మన్ గిల్, పంత్ ఏకాగ్రత దెబ్బతినే అవకాశం ఉంది. ఇప్పటి వరకైతే ఇంగ్లండ్ బౌలర్లు.. గిల్, పంత్ బ్యాటింగ్ దెబ్బకు ఏం చేయాలో తెలియక తలలు పట్టుకుంటున్నారు! అందుకే టీమ్ ఇండియా అభిమానులు రెండో రోజు ఆటకు వర్షం వల్ల అంతరాయం కలగొద్దని కోరుకుంటున్నారు.

ఇంటి చిట్కాలు

మన ఇండియన్ బ్రేక్ఫాస్ట్లో ఇడ్లీ, దోశ చాలా మంది ఇష్టంగా తింటారు. చలికాలంలో వీటిని చేయాలంటే పిండి సరిగా పులవదు.

ఈ కాలంలో పిండి సరిగా పులవదు. అలా కాకుండా ఈ చలికాలంలోనూ పిండి సరిగ్గా పులవాలంటే ఎలాంటి టిప్స్ ఫాలో అవ్వాలో తెలుసుకోండి. చలికాలంలో ప్రతి ఒక్క విషయంలోనూ జాగ్రత్తలు తీసుకోవాలి. అలానే ఫుడ్ విషయంలో కూడా. ముఖ్యంగా బ్రేక్ఫాస్ట్ చేసినప్పుడు మనం ఎక్కువగా మనం ఇడ్లీ, దోశ చేస్తాం. అలా చేసినప్పుడు ముందుగా పిండిని నానబెడతాం. అయితే, ఈ పిండి ఎంత బాగా పులిస్తే అంత బాగా వస్తాయి టిఫిన్స్. కానీ, చలికాలంలో పిండి ఎక్కువగా పులవదు. ఆ పిండితో దోశ కానీ ఇడ్లీ కానీ చేస్తే గట్టిగా రాళ్లలా వస్తాయి. అలాకాకుండా ఎలా పిండిని మిక్సీ పట్టాలి. ఎలా స్టోర్ చేయాలో తెలిస్తే పిండి చక్కగా పులుస్తుంది. మీరు ప్రతీ సీజన్‌లా బ్రేక్ఫాస్ట్‌ని ఎంజాయ్ చేయొచ్చు. అందుకోసం ఏం చేయాలో తెలుసుకోండి.

మరమరాలు, మెంతులు..



పిండిని నానబెట్టేటప్పుడు టీ స్పూన్ మెంతులు కూడా వేసి నానబెట్టండి. దీంతో దోశలకి మంచి రంగు వస్తుంది. పిండి కూడా బాగా పులుస్తుంది. దీంతో పాటు మరమరాలు కలపండి. అవి కూడా దూదిలా ఉండే మరమరాలు కలిపితే పిండి చక్కగా పులుస్తుంది. అదే విధంగా దోశలు, ఇడ్లీలు చక్కగా వస్తాయి.

దోశ, ఇడ్లీ పిండి మిక్సీ పట్టేటప్పుడు ఒక స్పూన్ వీటిని కలపితే పిండి చక్కగా పులుస్తుంది

సరైన భాగాల్లో..

పిండి నానబెట్టేటపుడు మనం ఇడ్లీ రవ్వ, మినపప్పు, దోశకి బియ్యం ఇవన్నీ కూడా ఎంతమోతాదులో తీసుకోవాలో తెలిసి ఉండాలి. అప్పుడే ఇడ్లీ, దోశ పెర్ఫెక్ట్‌గా వస్తాయి. పిండి కూడా ఎక్కువగా పులుస్తుంది. కొంతమంది దోశల పిండికి బియ్యం ఎక్కువగా, మినపప్పు వేస్తారు. అదే విధంగా, ఇడ్లీకోసం మినపప్పు ఎక్కువగా రవ్వ తక్కువగా కలుపుతారు. అలా కాకుండా సరైన మోతాదులోనే తీసుకోండి.

వేడినీటితో మిక్సీ పట్టడం..

మిక్సీ పట్టేటప్పుడు చాలా మంది నీటిని కలుపుతుంటారు. అయితే, చలికాలంలో వేడి నీరు మరీ ఎక్కువ వద్దు.. కొద్దిగా గోరువెచ్చని నీటిని పోసి మిక్సీ పట్టండి. దీని వల్ల త్వరగా పులుస్తుంది. అయితే, మరీ ఎక్కువ నీరు పోస్తే మిక్సీ జార్స్ పాడయ్యే ప్రమాదం ఉంది. కాబట్టి, తక్కువగా అంటే గోరువెచ్చని నీరు మాత్రమే వాడండి.

వేడిగా ఉన్న ప్రాంతంలో..

అదే విధంగా పిండిని వేడి ఎక్కువగా ఉన్న ప్రదేశాల్లో పెట్టండి. స్టౌ దగ్గర పెట్టడం మంచి పని. అదే విధంగా, ఎక్కువ టైమ్ పులియడానికి చూడండి. దీని వల్ల కూడా పిండి చక్కగా పులుస్తుంది. అదే విధంగా, పిండిని ఉంచే గిన్నెలు కూడా కరెక్ట్‌గా ఉండేలా చూడండి. ఎలాంటి గ్యాప్ ఉండొద్దు.

స్టీమింగ్..

మరీ ఎక్కువగా చల్లగా ఉన్నప్పుడు ఈ టెక్నిక్ బాగా ఉపయోగపడుతుంది. అదేంటంటే.. మిక్సీ పట్టిన పిండిని గిన్నెలో వేసి మరిగిన నీరు ఉన్న మరో గిన్నెలో పెట్టి దీనిని కప్‌బోర్డ్‌లో ఉంచి రాత్రంతా అలానే ఉంచండి. దీని వల్ల పిండి చక్కగా పులుస్తుంది. అదే విధంగా మైక్రోవేవ్‌లో కాసేపు ఉంచినా పిండి చక్కగా పులుస్తుంది.

బేకింగ్ సోడా..

అదే విధంగా, కొద్దిగా మనం బేకింగ్ సోడా కలపొచ్చు. దీని వల్ల కూడా పిండి చక్కగా పులుస్తుంది. అయితే, ఇది ఆప్షనల్ మాత్రమే. ఎక్కువగా బేకింగ్ సోడా వద్దు. దీని వల్ల సమస్యలొచ్చే అవకాశం ఉంది.